## దుర్గమ్మ సేవలో రఘురామకృష్ణరాజు



7లో


# మనం



కృష్ణా / గుంటూరు

ఎన్‌టీఆర్ - బాపట్ల - పల్నాడు



గురువారం |4| జూన్ | 2026 | పేజీలు: 9




# చిన్నారుల సమగ్ర వికాసానికి నవ చేతన

9లో

- 0-6 ఏళ్ల చిన్నారులకు ప్రత్యేక స్క్రీనింగ్
- ఎదుగుదల ఆలస్యాలను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు చర్యలు
- ఏఐ ఆధారిత స్క్రీనింగ్‌తో కార్యకలాపాలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

పి.మీరాహుస్సేన్ ఖాన్

చిన్నారులకు ఆరోగ్యకరమైన మంచి భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో వారి సమగ్ర వికాసానికి నవ చేతన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని.. ఈ కార్యక్రమం విజయవంతానికి సమన్వయ శాఖల అధికారులు సమష్టిగా కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నవచేతన కార్యక్రమంపై మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ...

-విజయవాడ, మనంబ్యూరో

## యోగ దినోత్సవం విజయవంతం చేయాలి

5లో





## 6న ఉయ్యూరులో జాబ్ మేళా

7లో

- నిరుద్యోగ యువత
- ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ



## సర్‌కు సహకరించండి

8లో

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- ఆరోగ్యకర ఓటర్ల జాబితా రూపకల్పన ప్రతిఒక్కరి బాధ్యత
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

## ప్రజల సమస్యల పరిష్కారమే జనసేన ధ్యేయం



▸▸ **జనవాణి కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను**

జగ్గయ్యపేట జూన్3 మనం న్యూస్‌ః ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన పార్టీ ధ్యేయం అని దానికోసం జనసేన జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనసేన జనవాణి కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన వినతులు, ఫిర్యాదులను స్వీకరించి, సమస్యల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమం ప్రజలకు అండగా నిలుస్తోందని అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా విని, వాటి పరిష్కారం కోసం వెంటనే స్పందించడం జనసేన పార్టీ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు పార్టీ అండగా ఉంటుందని, ప్రజల సమస్యల పరిష్కారమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## మున్నేరు ఆనకట్ట మరమ్మత్తుల కు నిధులు వెంటనే మంజూరు చేయండి



▸▸ **జలవనరుల శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**

జగ్గయ్యపేట జూన్ 3 మనం న్యూస్‌ః మున్నేరు ఆనకట్ట మరమ్మతులకు వెంటనే నిధులు విడుదల చేయాలని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ కోరారు. జగ్గయ్యపేట శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బుధవారం విజయవాడలోని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పోలంపల్లి మున్నేరు ఆనకట్టకు సంబంధించిన అత్యవసర సమస్యలను వారి దష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ పోలంపల్లి మున్నేరు ఆనకట్ట ప్రస్తుత పరిస్థితిని మంత్రివర్యులకు వివరించారు. ఆనకట్టకు అవసరమైన శాశ్వత మరమ్మత్తుల కోసం ఇప్పటికే ప్రతిపాదించిన రూ.21.50 కోట్ల నిధులను తక్షణమే మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్నేరు ఆనకట్టపై ఆధారపడి జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు మరియు వత్సవాయి మండలాలకు చెందిన సుమారు 30 వేల ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందుతున్న నేపథ్యంలో, ఆనకట్ట బలోపేతం అత్యంత అవసరమని వివరించారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న తరుణంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఆనకట్ట మరమ్మత్తులు పూర్తయ్యే వరకు తాత్కాలిక రక్షణ చర్యలుగా రింగ్ బండ్లు నిర్మించేందుకు అవసరమైన అనుమతులను కూడా వెంటనే మంజూరు చేయాలని కోరారు. రింగ్ బండ్లు నిర్మించడం ద్వారా వరదల ప్రభావం తగ్గి, ఆనకట్ట భద్రతతో పాటు రైతుల సాగునీటి అవసరాలు కూడా నిరాటంకంగా కొనసాగుతాయని తెలిపారు. మున్నేరు ఆనకట్ట పరిధిలోని వేలాది మంది రైతుల జీవనాధారం వ్యవసాయమేనని, ఆనకట్ట మరమ్మత్తులు ఆలస్యం అయితే సాగునీటి సరఫరాపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని మంత్రివర్యులకు వివరించారు. రైతుల ప్రయోజనాలను దష్టిలో ఉంచుకుని నిధుల మంజూరు, పరిపాలనా అనుమతులు మరియు సాంకేతిక ఆమోదాలు త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వినతిపై సానుకూలంగా స్పందించిన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సంబంధిత అధికారులతో సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మున్నేరు ఆనకట్ట బలోపేతం ద్వారా మూడు మండలాలకు చెందిన రైతాంగానికి దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరుతుందని, ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే రాజగోపాల్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నేరు డ్యామ్ చైర్మన్ పొన్నం బాలాజీ, వైస్ చైర్మన్ చిట్లూరి మౌళిశ్వరరావు, తోట నాగమల్లేశ్వర రావు, ఉప్పుకొండూరి గురు ప్రసాద్, సూరంపల్లి అప్పారావు, అబ్బూరి వెంకటేశ్వరరావు, దేవినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

▸▸ **వెన్నుపోటుకు రెండు సంవత్సరాలు పోస్టర్ను ఆవిష్కరించిన తన్నీరు నాగేశ్వరరావు**




జగ్గయ్యపేట జూన్ 3 మనం న్యూస్‌ః ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. జగ్గయ్యపేట పట్టణం, నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కార్యాలయం నందు నాయకులతో కలిసి వెన్నుపోటుకు రెండు సంవత్సరాలు పోస్టర్ను జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల పేరుతో మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయాలు, ఉద్యోగ అవకాశాలు అందకపోవడంతో రాష్ట్ర ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయకపోవడం ప్రజలకు వెన్నుపోటు పొడిచినట్టేనని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అమలైన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ వెన్నుపోటుకి నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మండల కేంద్రాల్లో స్థానిక ప్రజలు పార్టీ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ నిరసన కార్యక్రమానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. జగ్గయ్యపేట నియోజకవర్గం లోని వత్సవాయి, జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు మండల కేంద్రాల్లో గురువారం వెన్నుపోటు కి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిన నేపథ్యంలో ఈ నిరసన కార్యక్రమం జరుగును అని తెలియజేశారు. అదే విధంగా జూన్ 8 9 తేదీల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు జరుగుతాయని, జూన్ 12వ తారీకు రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సూపర్ సిక్స్ పథకాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాలివాన బాధితులకు ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యుల సహాయక చర్యలు



▸▸ **జిల్లా నిర్వహణ కమిటీ సభ్యులు కర్లపాటి వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు తార్పాలిన్ పట్టాలు, నగదు సహాయం పంపిణీ**

జగ్గయ్యపేట జూన్ 3: మనం న్యూస్‌ః ఇటీవల కురిసిన భారీ గాలివానకు ఇళ్ల పైకప్పులు లేచిపోయి, పూరిళ్లు దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు పడుతున్న పలు పేద కుటుంబాలను ఆదుకునేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జగ్గయ్యపేట సబ్ బ్రాంచ్ ఆపన్నహస్తం అందించింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా నిర్వహణ కమిటీ సబ్యులు కర్లపాటి వెంకట శ్రీనివాసరావు, జగ్గయ్యపేట సబ్ బ్రాంచ్ అధ్యక్షులు గొగుశెట్టి వెంకట మహేష్ మరియు సభ్యులు బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి బాధిత కుటుంబాలకు అత్యవసర సహాయాన్ని అందజేశారు. గాలివాన ధాటికి నివాసాలు పూర్తిగా దెబ్బతిన్న లబ్ధిదారులకు రెడ్ క్రాస్ మరియు ఇతర సంస్థల తరపున టార్పాలిన్ పట్టాలను పంపిణీ చేయడంతో పాటు తక్షణ ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు. ఇల్లు తీవ్రంగా దెబ్బతిన్న ఉప్పె నాగరాజు కుటుంబానికి వట్టెం మనోహర్ రూ. 5,000, మానేపల్లి బ్రహ్మం రూ. 1,000 చొప్పున కలిపి మొత్తం రూ. 6,000 ఆర్థిక సహాయాన్ని, కె. వీరబాబు కుటుంబానికి లయన్స్ క్లబ్ సౌజన్యంతో రూ. 5,000 నగదు సహాయాన్ని,కాసర్ల వెంకమ్మ కుటుంబానికి కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ. 2,000 ఆర్థిక సహాయన్ని అందజేశారు. షేక్ ఇమాం సాహెబ్ కుటుంబానికి మానవతా దృక్పథంతో కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ తరపున రానున్న మాసంలో కూడా మరో రూ. 2,000 ఆర్థిక సహాయాన్ని అందిస్తామని కర్లపాటి వెంకట శ్రీనివాసరావు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. అనంతరం కలిదిండు మల్లేశ్వరి, కొంకాల ఇందు, కాటుబొయెన ముత్తయ్య, షేక్ ఇమాం సాహెబ్, కాసర్ల వెంకమ్మ, కె వీరబాబు, ఉప్పె నాగరాజులకు పైకప్పుల రక్షణ నిమిత్తం తార్పాలిన్లను అందజేశారు. ఈ సందర్భంగా కర్లపాటి మాట్లాడుతూ 'ప్రకృతి వైపరీత్యాల వల్ల సర్వస్వం కోల్పోయిన పేద కుటుంబాలను సమయానికి ఆదుకోవడమే ఇండియన్ రెడ్ క్రాస్ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. బాధితులకు భరోసా కల్పించేందుకె తక్షణ సహాయాన్ని అందించామన్నారు. రానున్న మాసాల్లో కూడా నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబాలకు ఈ సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని తెలిపారు. ఈ మానవతా కార్యక్రమంలో రెడ్ క్రాస్ అధ్యక్షులు గొగుశెట్టి వెంకట మహేష్, సభ్యులు మానేపల్లి బ్రహ్మం, గుండాల నారాయణ రెడ్డి, కె. కరుణాకర్, వట్టెం మనోహర్, స్థానిక వార్డు సభ్యులు గడ్డం రాంబాబు మరియు పలువురు ప్రముఖులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

# అమెజాన్ సహకారంతో పర్యావరణ పరిరక్షణలో 'సోమాని ప్యాకేజింగ్' ముందడుగు




**గాంధీనగర్ జూన్ 3 మనం న్యూస్:** వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పర్యావరణ అనుకూల ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకువచ్చిన హైదరాబాద్కు చెందిన 'సోమాని ప్యాకేజింగ్' సంస్థ దేశవ్యాప్తంగా విశేష గుర్తింపు పొందుతోంది. అమెజాన్ యాప్ ద్వారా అమ్మకాలు విస్తరించడంతో ఈ సంస్థ లక్షలాది ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా నిలుస్తూ పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది. 2014లో హైదరాబాద్లో ప్రారంభమైన 'సోమాని ప్యాకేజింగ్' సంస్థ పర్యావరణానికి హాని చేయని ప్యాకేజింగ్ ఉత్పత్తులను అందరికీ చేరువ చేయాలనే లక్ష్యంతో ఏర్పాటైంది. ప్రారంభ దశలో పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగం పరిమితంగానే ఉన్నప్పటికీ, క్రమంగా వినియోగదారుల్లో అవగాహన పెరగడంతో సంస్థ వ్యాపారం విస్తరించింది. ముఖ్యంగా అమెజాన్ ఇండియా వేదికగా ఉత్పత్తులను విక్రయించడం ద్వారా దేశవ్యాప్తంగా వినియోగదారులకు చేరువ కావడంలో సంస్థకు ఊతమిచ్చింది. ప్రస్తుతం 'సోమాని ప్యాకేజింగ్' 300కుపైగా పర్యావరణ అనుకూల ఉత్పత్తులను అందిస్తోంది. పర్యావరణ హిత డైనింగ్ వస్తువులు, ప్యాకేజింగ్ సామగ్రి, టేబుల్వేర్ ఉత్పత్తులు సంస్థ ప్రత్యేకతగా నిలుస్తున్నాయి. ఇప్పటివరకు 40 వేలకుపైగా వినియోగదారులకు సేవలు అందించిన ఈ సంస్థ ఉత్పత్తులు ప్రముఖ హోటళ్లు, కార్పొరేట్ సంస్థల్లో వినియోగంలో ఉన్నాయి. మారియట్, హయత్, రాడిసన్ హోటళ్లు, సులా వైన్స్, బీసీసీఐ, ఆర్బీఐ, యూట్యూబ్ కార్యాలయాలు వంటి సంస్థలు వీటిని వినియోగిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. పర్యావరణానికి మేలు చేసే ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావడంలో అమెజాన్ వేదిక కీలకంగా మారిందని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే దిశగా తమ ప్రయత్నాలు కొనసాగుతాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# మంగళగిరిలో చంద్రబాబు ప్రభుత్వంపై వైసీపీ నిరసన శంఖారావం

## ▶▶ వెన్నుపోటు దినం పోస్టర్ విడుదల



**మంగళగిరి, జూన్ 3, మనం న్యూస్.:** చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినంపేరిట వారం రోజుల నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ప్రకటించారు. గుంటూరు జిల్లా మంగళగిరి బైపాస్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో బుధవారం(03-06-2026) ఉదయం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెన్షన్ 4,000 పెంచుతామని చెప్పి, 60 లక్షల మంది లబ్ధిదారుల్లో 6.2 లక్షల మందికి పెన్షన్ కోత విధించారు. 18-45 ఏళ్ల మహిళలకు నెలకు 1,500 చొప్పున ఏడాదికి 18,000 ఇస్తామన్నారు. రెండేళ్లకు ఒక్కొక్కరికి 36,000 బకాయి ఉంది, చెల్లించలేదు. నిరుద్యోగ భృతి నెలకు 3,000 చొప్పున రెండేళ్లకు ఒక్కొక్క నిరుద్యోగికి 72,000 రావాలి, ఇవ్వలేదు.ఉచిత బస్సు ప్రయాణం 15-16 సర్వీసులకు బదులు కేవలం 5 సర్వీసులకే మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి, మిగతా 10 సర్వీసులను విస్మరించారు.4వ తేదీ మంగళగిరినియోజకవర్గంలోని మండలమైన దుగ్గిరాల కేంద్రంలో ఉదయం 10 గంటలకు ర్యాలీ, సమావేశం. 9వ తేదీ మంగళగిరి టౌన్లో ఖీఇ మున్సిపల్ పరిధిలో టౌన్ హాల్ మీటింగ్. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ అప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు, తదితరులు హాజరు అవుతారు.12వ తేదీ మంగళగిరి టౌన్లో నియోజకవర్గ స్థాయి నిరసన ర్యాలీ. ఇదే రోజు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ర్యాలీలు జరుగుతాయి. చంద్రబాబు ప్రభుత్వం హామీల అమలులో విఫలమై ప్రజలకు వెన్నుపోటు పొడిచిందనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ పోస్టర్ను రూపొందించినట్లు నాయకులు తెలిపారు. వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో ఈ పోస్టర్ను విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. నియోజకవర్గంలోని ప్రతి వైసీపీ శ్రేణి, సానుభూతిపరుడు ఈ కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని ఇన్చార్జి వేమారెడ్డి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు కోరారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల అధ్యక్షులు అమర నాగయ్య, దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిబోయిన శివ గోపయ్య, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధ్యక్షులు, నాయకులూ, కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొనారు.

# వల్లభనేని వెంకట్రావును, దారా దాసును ఘనంగా సత్కారం




**తాడేపల్లి, జూన్ 3, మనం న్యూస్:** ఇటీవల తాడేపల్లిలో తెలుగుదేశం పార్టీ రెండు రోజుల పాటు నిర్వహించిన హైబ్రేడ్ మహానాడు 2026 విజయవంతంగా పూర్తయిందని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతి నిధి దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు.మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలో హై బ్రేడ్ మహానాడును తాడేపల్లి పట్టణంలో విజయవంతం చేసిన సందర్భంగా బుధవారం తాడేపల్లి స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావును,ప్రధాన కార్యదర్శి దారా దాసును టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్,ఇతర టీడీపీ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసే శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దానబోయిన సుందరరావు యాదవ్ మాట్లాడుతూ తాడేపల్లిలో మహానాడు 2026 విజయవంతం కావడానికి టీడీపీ నాయకులు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మున్నంగి సంజీవరెడ్డి,అద్దంకి మురళి, బుర్రముక్కు వెంకటరెడ్డి,మండవ గోపాలరావు ,పుల్లెపు భాస్కరరావు,షేక్ బాజీ, బండి సాంబిరెడ్డి, కంభం సాయి చంద్,బెజ్జం రామకృష్ణ, బుర్రముక్కు శ్రీనివాసరెడ్డి,ఇట్టా పెంచలయ్య, హనుమయ్య, దుబాయ్ మస్తాన్, పోతాబత్తుని శ్రీనివాసరావు,దాసరి పాండురంగరావు, దామర్ల దుర్గారావు,కొర్రపాటి విజయ్ కుమార్,తురక దుర్గారావు,కేశి వెంకటేశ్వరావు, తోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ మార్కెట్లో ఎరువుల అమ్మకాలను నిరోధించేందుకే ఖరీఫ్ నుంచి యాప్ ద్వారా రైతులకు ఎరువుల సరఫరా



## ▶▶ మండల వ్యవసాయ అధికారి శివ నాగరాణి

**పామర్రు, జూన్ 03 ( మనం న్యూస్ ):** ఎరువులు బ్లాక్ మార్ట్లో అమ్మకాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ నుంచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక యాప్ ద్వారా ఎరువులు సరఫరా చే చేయనున్నట్లు పామర్రు మండల వ్యవసాయ శాఖ అధికారిని వి.శివ నాగరాణి తెలిపారు. బుధవారం యాప్ ద్వారా ఎరువుల సరఫరాపై రైతులకు అవగాహన సదస్సులు ఏ డి ఏ స్వర్ణలత ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,సాగు చేసే రైతులందరికీ ఎరువులు అందించడమే లక్ష్యంగా యాప్ ద్వారా పంపిణీ చేపడుతున్నాట్టు ఆమె వివరించారు. పైలట్ ప్రాజెక్టుగా కృష్ణా జిల్లాల్లో అమలు చేస్తున్నామన్నారు. ఎరువుల అమ్మకాల్లో అక్రమాలకు చెక్ పెట్టడానికి ప్రభుత్వం డిజిటల్ విధానం అమల్లోకి తెస్తోందన్నారు.అక్రమ తరలింపు, వ్యవసాయేతర వినియోగం, బ్లాక్ మార్కెటింగ్, అవసరానికి మించి కొనుగోళ్లను నియంత్రించే లక్ష్యంతో యాప్ను రూపొందించిందని చెప్పారు.కౌలురైతులతో సహా అసలైన సాగుదారులకు రాయితీ ఎరువులను అందించడానికి, ఎరువుల వినియోగాన్ని సమర్ధవంతంగా పర్యవేక్షించడానికి ఈ డిజిటల్ వ్యవస్థను వ్యవసాయశాఖ ద్వారా ప్రభుత్వంఅమలు చేస్తుందన్నారు.ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం(ఏపీఎయిమ్స్) 2.0 ద్వారా ఎరువుల పంపిణీ వ్యవస్థను అభివృద్ధి చేసిందన్నారు. దీంతో రైతులు తమకు కావాల్సిన ఎరువుల్ని ముందుగానే యాప్లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రతి రైతుకు సీజన్లో గరిష్ఠంగా ఎరువులు బస్తాలుఅందేలా ఈ ఏపీఎయిమ్స్ యాప్ను రూపొందించారు. జాతీయ స్థాయిలో ఐఎఫ్ఎంఎస్ పోర్టల్తో అనుసంధానం చేస్తూ, ఈ యాప్ను రైతులకు అందుబాటులోకి తెస్తున్నారు. ఈ యాప్లో ఎరువులు బుక్ చేసుకుంటే.. ఎమ్మార్పీ ప్రకారం సొమ్మును ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ షాపులో చెల్లించవచ్చు. పంట దశను బట్టి యాప్ ద్వారా టోకెన్ జారీ అవుతుందని,టోకెన్ ఉంటేనే ఎరువును తీసుకునే అవకాశం ఉంటుంది. రైతులు కావాల్సిన ఎరువులను సమీప డీలర్ వద్ద డెలివరీ తీసుకునే వెసులుబాటు ఉంటుందని అధికారులు తెలిపారు. దీని వల్ల యూరియా, డీఏపీ వంటి ఎరువుల డిమాండ్ వ్యవసాయశాఖకు కచ్చితమైన సమాచారం అందుతుందన్నారు. అలాగే ఈ-పంట నమోదు ప్రామాణికంగా ఎంత విస్తీర్ణంలో రైతులుఏ పంటలు వేశారో,ఎరువులు ఎంత కొనుగోలు చేశారో కూడా తెలుస్తుంది. దీన్ని బట్టి వచ్చే ఏడాది ఎరువుల ప్రణాళిక తయారు చేయడం సులభం అవుతుందని ఆమె చెప్పారు. కార్యక్రమంలో పలువురు రైతులు, వీఏ ఏలు పాల్గొన్నారు.

# శ్రీ వీరాంజనేయ స్వామి హుండీ ఆదాయం రూ 9.43 లక్షలు

**పామర్రు జూన్ 3,మనం న్యూస్:** జిల్లాలో ప్రసిద్ధి చెందిన హనుమత్ దేవాలయాల్లో ఒకటైన పామర్రు మండల పరిధిలోని ఉండ్రపూడి---పోలవరం అడ్డరోడ్డు వద్దవేంచేసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు బుధవారం ఆలయ అధికారుల సమక్షంలో లెక్కించారు. 85 రోజులకు గాను ఉండే లెక్కింపు లోరూ,9.43 లక్షల ఎనిమిది వందల 43 రూపాయల ఆదాయం స్వామివారికి వచ్చినట్లు దేవస్థానం తనిఖీ అధికారి వి సుధాకర్ విలేకరులకు వెల్లడించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధికారి పీవీ ప్రసాదరావు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ తాడిశెట్టి వెంకటేశ్వరరావు ఇతర పాలకమండలి సభ్యులు తోపాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు వరిగడ్డి వాని పశువులపాక దగ్ధం



**పామర్రు జూన్ 3 :** మండల పరిధిలోని జుజ్జువరం గ్రామం లో బుధవారం ఉరుములు మెరుపులతో కూడి విచిన భారీ ఈదురు గాలులకు పిడుగు పడి గ్రామానికి చెందిన కొలుసు నాంచారయ్యకి చెందినటువంటి 8 ఎకరాల వరి గడ్డి వాము, పశువుల పాక పూర్తిగా దగ్దం అయ్యింది . స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అగ్నిమాపక శాఖ వాహనం తో అధికారులు వచ్చి మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందకుండా నిరోధించారు. నష్టం విలువ దాదాపు రెండు లక్షల పైగా ఉంటుందని అంచనా నిపుణులు వేస్తున్నారు.

## ఆర్పీఎఫ్ ఎస్ఐ మకత్తాల్ నాయక్‌కు ఘన వీడ్కోలు



**గాంధీనగర్ -జూన్ 03(మనం న్యూస్):** రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పిఎఫ్) విజయవాడ స్టేషన్ పోస్ట్లో గత ఆరేళ్లుగా విశేష సేవలు అందించిన సబ్ ఇన్స్పెక్టర్ మకత్లాల్ నాయక్ ప్రస్తుతం హైదరాబాద్ డివిజన్కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్పీఎఫ్ పోస్ట్లో ఎస్ఐ మకత్తాల్ నాయక్కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. విజయవాడ రైల్వే స్టేషన్ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, ఆర్పిఎఫ్ సిబ్బంది, సహచర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్పిఎఫ్ సిఐ ఫతే అలీ బెగ్ మాట్లాడుతూ మకత్లాల్ నాయక్ తన సేవా కాలంలో క్రమశిక్షణ, నిజాయితీ, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. రైల్వే ప్రయాణికుల భద్రత, స్టేషన్ పరిసరాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో ఆయన చేసిన సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సహచర ఉద్యోగులు మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలతో పాటు అందరితో స్నేహపూర్వకంగా మెలుగుతూ సంస్థ అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. యువ సిబ్బందికి మార్గదర్శకుడిగా నిలిచిన మకణ్లాల్ నాయక్ సేవలను ఎప్పటికీ మరువలేమన్నారు. అనంతరం ఎస్బీ నాయక్ మాట్లాడుతూ తనకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సభపై భావోద్వేగంతో స్పందించారు. ఉద్యోగ జీవితంలో తనకు సహకరించిన ఉన్నతాధికారులు, సహచర సిబ్బంది, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం ముగింపులో మకత్లాబ్ నాయక్కు అధికారులు, సిబ్బంది శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

**గుంటూరు, జూన్ 3,మనం ప్రతినిధి :** జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ ఘన స్వాగతం పలికారు ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రికి అచ్చట ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద జిల్లా కలెక్టర్ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.



# నిజాయితీ చాటుకున్న నందిగామ ట్రాఫిక్ పోలీసులు




- **పోగొట్టుకున్న పర్సును మహిళకు అందజేత**
- **ట్రాఫిక్ పోలీస్ కోటేశ్వరావును అభినందించిన ఎస్సై నరేష్**

నందిగామ,జూన్3,(మనం న్యూస్): పోలీసులు అంటే భద్రతతో పాటు నిజాయితీకి మారుపేరని నందిగామ ట్రాఫిక్ పోలీసులు మరోసారి నిరూపించారు. బస్సులో దొరికిన పర్సును సకాలంలో స్పందించి బాధిత మహిళకు అందజేసి మానవత్వం చాటుకున్నారు. నందిగామ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్కు చెందిన కానిస్టేబుళ్లు కోటేశ్వరరావు, రవితేజ, శివరామకృష్ణ విజయవాడ బందోబస్తు నిమిత్తం వెళ్తుండగా బస్సులో ఒక పర్సు దొరికింది. బందోబస్తు విధులు పూర్తి చేసుకుని తిరిగి నందిగామకు వచ్చిన అనంతరం జరిగిన విషయాన్ని ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ కు తెలిపారు. ఆ పర్సులో రూ.6000 నగదు, విలువైన డాక్యుమెంట్లు, ఆధార్ కార్డు ఉన్నాయి. ఆధార్ కార్డులోని వివరాల ఆధారంగా పోలీసులు బాధితురాలికి ఫోన్ చేశారు. బాధితురాలి వివరాల్లోకి వెళితే విజయవాడకు చెందిన విజయభారతి అనే మహిళ జగ్గయ్యపేట నుండి విజయవాడ వెళ్లేందుకు బస్సు ఎక్కింది. నందిగామలో ఒక పని నిమిత్తం బస్సు దిగిన కొంతసేపటికి పర్సు లేదని గుర్తించింది. ఇక దొరకదని భావించి బాధతో ఇంటికి వెళ్లిపోయింది. నందిగామ ట్రాఫిక్ ఎస్సై నరేష్ నుంచి ఫోన్ రావడంతో ఆమె ఆనందం వ్యక్తం చేసింది. నందిగామ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్కు బుధవారం ఉదయం వచ్చి తన పర్సును తీసుకుంది. నందిగామ ట్రాఫిక్ పోలీసుల నిజాయితీ, అంకితభావం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపింది. ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ నిజాయితీగా వ్యవహరించిన కానిస్టేబుళ్లు కోటేశ్వరరావు ను మరియు రవితేజ, శివరామకృష్ణలను ప్రత్యేకంగా అభినందించారు.

## గుంటూరులో లలిత హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**గుంటూరు జూన్ 3 (మనం న్యూస్ ప్రతినిధి):** గుంటూరులో లలితా హాస్పిటల్ ప్రారంభోత్సవం అనంతరం ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

‘ దశాబ్దాలుగా వైద్యం రంగంలో లలితా గ్రూప్ ఉంది. గుంటూరులో ఇలాంటి అత్యాధునిక ఆసుపత్రిని ప్రారంభించుకోవడం సంతోషకరం.

‘ సౌత్ ఇండియాలోనే మొదటి సారి ఆధునిక ఎమ్ఆర్ఐ స్కాన్ ఇక్కడికి తీసుకొచ్చారు.

‘ 1995లో నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులు, ఇతర చిన్న ఆసుపత్రులు హైదరాబాద్లో ఉండేవి. నాడు హైదరాబాద్ లో హెల్త్ టూరిజాన్ని ప్రమోట్ చేశాం. దేశంలో ఎక్కడి నుంచైనా ఇప్పుడు హైదరాబాద్ వచ్చి ట్రీట్మెంట్ చేయించుకుంటున్నారు.

‘ రాబోయే రోజుల్లో ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లోని రోగులు అమరావతి వచ్చి ట్రీట్మెంట్ చేయించుకుంటారు

‘ 15 లక్షల పేషెంట్లకు ఈ ఆసుపత్రి ట్రీట్మెంట్ ఇచ్చింది. బ్రాండ్ ఎస్టిబ్లిష్ చేస్తే దానికి తిరుగుండదనడానికి లలితా ఆసుపత్రి ఒక నిదర్శనం

‘ విలువలు లేకపోతే లాజికల్ గా తీసుకెళ్లలేం. ప్రజల్లో నమ్మకం, విశ్వసనీయత కలగాలి.. అప్పుడే ఏ వ్యవస్థకైనా మనుగడ.

‘ ఏడు ఎకరాల్లో 600 పడకలతో ఈ లలితా ఆసుపత్రి ఏర్పాటైంది. 32 విభాగాలు సేవలందించే ఏకైక సెంటర్. కార్డియాలిజీ, న్యూరీలజీ, జాయింట్ రీప్లేస్మెంట్ వంటి సేవలను ఇక్కడ అందిస్తారు.

‘ ల్యాండ్ మార్క్ ఇనిస్టిట్యూట్ గా లలితా ఆసుపత్రి మారుతుంది.

‘ మనిషికి ఆరోగ్యానికి మించి ఆస్తి ఉండదు. సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటేనే నిజమైన ధనవంతుడు

‘ వేల కోట్లు ఉన్నా, ప్యాలెస్ లు ఉన్నా, ఆరోగ్యం లేకపోతే ఉపయోగం లేదు.

‘ హెల్తీ సిటిజన్సే వెల్తీ నేషన్ నిర్మిస్తారు

‘ మేం సంజీవని ప్రాజెక్టు తీసుకొచ్చాం. ఇది కంప్లీట్ హెల్త్ కేర్ ప్రోగ్రాం.

‘ మంత్రి కూడా ప్రజలకు మెరుగైన వైద్యం కోసం పని చేస్తున్నారు.

‘ డిజిటల్ హెల్త్ రికార్డులు తీసుకొస్తున్నాం. ప్రపంచంలోని నాలెడ్జ్ ను, బెస్ట్ ప్రాక్టీస్ తీసుకొచ్చి మీ ఇంటిదగ్గరే అందించేలా సంజీవని పని చేస్తుంది.

‘ ప్రిడెక్టివ్, ప్రెవెంటివ్, క్యూరేటివ్ విధానాన్ని అమలు చేస్తున్నాం. 42 రకాల వైద్య పరీక్షలు ఇంటి దగ్గరే చేస్తాం.

‘ ఏ మందులు వేసుకోవాలి, ఎప్పుడు ఆసుపత్రులకు రావాలో సంజీవని ద్వారా చెప్తారు.

‘ యూనివర్సిల్ హెల్త్ పాలసీ తీసుకొచ్చాం. రూ.2.5 లక్షల విలువైన వైద్యం ఉచితంగా అందిస్తాం.

‘ ప్రజలు ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితి తెచ్చుకోవద్దు.

‘ తినే తిండి, మన పరిసరాలు, మన ఆలోచనా విధానం చాలా ముఖ్యం. ప్రభుత్వం ఎన్ని వైద్య సేవలు తెచ్చినా, ఆసుపత్రులు కట్టినా ప్రజలు మద్దతు లేకుంటే సాధ్యం కాదు. మంచి అలవాట్లు, ఆహారం, వ్యాయామం ఆరోగ్యానికి పనికొస్తాయి.యోగాకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రాణాయామంకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నాం. ‘ ఫుడ్ మెడిసిన్...కిచెన్ ఫార్మసీ. మనం తినే ఆహారమే మనల్ని రక్షిస్తుంది.ఒకప్పుడు కావాల్సిన పంటలు ఎరువులు లేకుండా పండించారు. కానీ ఈ రోజు మొత్తం యూరియా వాడుతున్న ఆహారం తీసుకుంటున్నాం.తెలిసీ తెలియక ఎక్కువగా క్రిమీ సంహారక మందులు వాడుతున్నారు.గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం కారణంగా చాలామందికి ఆరోగ్య సమస్యలు వచ్చాయి. ప్రజల జీవితాలతో చెలగాటమాడారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




## ▸▸ నగర కమిషనర్

**గుంటూరు నగరపాలక సంస్థ జూన్ 3 (మనం న్యూస్ ప్రతినిధి):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : నగర కమిషనర్ మయూర్ అశోక్ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ అన్నారు. జూన్ 5 పర్యావరణ దినోత్సవం సందర్భంగా పోల్యుషణ్ కంట్రోల్ బోర్డు మరియు హార్ట్ ఫుల్ సెంటర్ వారి ఆధ్వర్యంలో పాటిబండ్ల సీతారామయ్య స్కూల్ నుండి తారకరామ నగర్ వరకు ప్రజల అవగాహన కొరకు ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీని నగర కమిషనర్ జెండా ఊపి ప్రారంభించి, ప్రజలు విధ్యార్ధులతో కలిసి సైక్లింగ్ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్ ఎమిషన్స్ (కర్బన వాయువులు) అధికమౌతున్న నేటి తరుణంలో భవిష్యత్ ను కాపాడుకోవాలంటే మనం పర్యావరణ అనుకూలమైన సైకిల్ వాడకాన్ని ప్రజా రవాణా వ్యవస్థగా మేరుగుపరచుకోవాల్సిన అవసరమెంతైనా ఉందన్నారు. గుంటూరు నగరాన్ని పరిశుభ్రమైన కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రజలు ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించి, పర్యావరణానికి అనుకూలమైన అలవాట్లను అలవరచుకోవాలని తెలిపారు. సైకిల్ వినియోగం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని,ఇంధన వినియోగం తగ్గి వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.అనేక దేశాల్లో సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక సైక్లింగ్ ట్రాక్లు ఏర్పాటు చేస్తున్నారని,అదే దిశగా గుంటూరు నగరంలో కూడా సైక్లింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయడానికి ఆలోచనలు చేస్తామన్నారు.సదరు కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ సి.హెచ్ శ్రీనివాస్, పోల్యుషణ్ కంట్రోల్ బోర్డు ఈ.ఈ నజీనా బేగం, హార్ట్ ఫుల్ సెంటర్ రీజినల్ కో ఆర్డినేటర్ రామచంద్ర రావు, ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ తిరుపతి రెడ్డి, యన్.యస్.యస్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ జే.సుదీర్, ఐ.టి.సి నారాయణ, యస్.యస్ సోమశేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, విద్యార్ధులు,సీనియర్ సిటిజెన్స్, ప్రజలు పాల్గొన్నారు.

# యు.జి.డి కి డి.పి.ఆర్ తయారు చేయాలి



**గుంటూరు, జూన్ 3 : (మనం న్యూస్ ప్రతినిధి):** గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను(యు.జి.డి) పక్కాగా ఏర్పాటు చేయుటకు డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ (డి.పి.ఆర్) తయారు చేయాలని జిల్లా కలెక్టర్ మరియు గుంటూరు నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి సి.యం.సాయి కాంత్ వర్మ జిఎంసి అధికారులను ఆదేశించారు.గుంటూరు పట్టణంలో యు.జి.డి, నిరంతర నీటి సరఫరా, సుందరమైన కూడళ్లు, పార్క్ఏర్పాటు, పి.వి.ఎన్ నాయుడు మార్కెట్ పునర్నిర్మాణ పనులుపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిఎంసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణానికి యు.జి.డి వ్యవస్థ పక్కాగా ఉండాలన్నారు. ఇందుకు ఇప్పటికే పూర్తి అయిన భాగంతో పాటు ఇంకా పూర్తి చేయాల్సిన భాగంపై స్పష్టమైన విశ్లేషణ చేసి డి.పి.ఆర్ లు తయారు చేయాలని సూచించారు. నగర పాలక సంస్థ పరిధిలో జోన్లవారీగా ఎస్.టి.పి (సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) లను ఏర్పాటును కూడా ఇందులో చేర్చాలని అన్నారు. పి.వి.ఎన్ నాయుడు మార్కెట్ పునర్నిర్మాణ పనుల లాభదాయకతపై స్పష్టమైన విశ్లేషణ చేయాలని ఆదేశించారు.

### నిరంతర నీటి సరఫరా వ్యవస్థను పరిశీలించాలి

గుంటూరు పట్టణంలో ఉన్న అన్ని గృహాలకు నిరంతర నీటి సరఫరా అవకాశాలు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. నీటి సరఫరా వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, ఎక్కడా అతిసార వ్యాధి వంటి అంశాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణంలో 8 జంక్షన్ లు ఆధునీకరణకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అందుకు అవసరమైన మోడల్ లను పరిశీలించారు.' వాందూ కాలేజీ కూడలి,బి.ఆర్ నాయుడు మార్కెట్ కూడలి, జిన్నా టవర్ జంక్షన్,కలెక్టర్ కార్యాలయం కూడలి,మూడు బొమ్మల జంక్షన్, చుట్టుగుంట జంక్షన్, మెడికల్ క్లబ్ జంక్షన్ ల సుందరీకరణకు అవసరమగు సూచనలు, ౹లహాలు ఇచ్చారు.ఈ సమావేశంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్,సిటి ప్లానర్ రాంబాబు,ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఏ.పి.యు.ఐ.ఏ.ఎం.ఎల్ ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగ దినోత్సవం విజయవంతం చేయాలి

**గుంటూరు, జూన్ 3 : (మనం న్యూస్ ప్రతినిధి):** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ పిలుపునిచ్చారు. యోగాంధ్ర - 2026 పై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా ఫర్ హెల్తీ ఏజింగ్(గ్రాజ్బ జౌట ఏృబ్జ్వాజిడ అజ్జీుజ) నినాదంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరుగుతాయని చెప్పారు. 25 వేల మందితో వెస్ట్రన్ బై పాస్ మీద యోగాంధ్ర కార్యక్రమం జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వెస్ట్రన్ బై పాస్ మొత్తం 3.10 కిలో మీటర్ల నిడివి ఉంటుందన్నారు.సాధ్యమైనంత వరకు ఎక్కువ మంది ఇందులో పాల్గొనాలని,యోగాపై ఆసక్తి ఉన్నవారు,ఇప్పటికే యోగా ఆచరిస్తున్నవారు భాగస్వామ్యం అయితే ఒకే రీతిలో యోగ భంగిమలు ఆచరించుటకు అవకాశం ఉంటుందని అన్నారు. జూన్ 7 నుంచి 20వ తేదీ వరకు వివిధ ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఉండవల్లి గుహలు,మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వంటి



ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.జూన్ 7 నుంచి9వ తేదీ వరకు గ్రామ/వార్డు స్థాయిలోనూ,జూన్ 10 నుంచి12వ తేదీ వరకు మండల స్థాయిలోనూ,జూన్ 14 నుంచి16వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు ఉంటాయని వివరించారు. జూన్ 18 నుంచి20వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగుతాయని తెలిపారు. వీటిని సమన్వయంతో చేపట్టి విజయవంతం చేయాలని కోరారు. అంతకముందు జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ వెస్ట్రన్ బై పాస్ ను పరిశీలించారు.ఈ సమావేశంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి జె.పద్మ, ప్రాంతీయ పర్యవేక్షక అధికారి జి.సునీత, డిగ్రీ కళాశాలల ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కళావతి తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్ఎస్ఎఫ్ నూతన కమిటీ ప్రకటింపు

## ▸▸ విద్యార్థి, యువత సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ▸▸ ఎంపీ చిన్ని

**విజయవాడ, తూర్పు జూన్ 3 (మనం న్యూస్):** విద్యార్థులకు, యువతకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా టీఎన్ఎస్ఎఫ్ పనిచేయాలని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ నూతన కార్యవర్గ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై టీఎన్ఎస్ఎఫ్ ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కార మార్గాలను సూచించేలా కృషి చేయాలని సూచించారు. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు వారి అభివృద్ధికి సంస్థ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి యాదవ్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడిగా మోది వెంకటరాజు, కార్యదర్శిగా రౌతుల మణికంఠ నియమితులయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ చిన్ని నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు అందించారు.



# ‘ఆకాశవాణి ఆధ్వర్యంలో వాకథాన్’

**విజయవాడ, జూన్ 3, (మనం న్యూస్):** ఆకాశవాణి 90వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా జూన్ 5న ‘ఆకాశవాణి వాకథాన్‘ఆకాశవాణి 90 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆకాశవాణి విజయవాడ కేంద్రం ఆధ్వర్యంలో జూన్ 5, 2026న నగరంలో ‘ఆకాశవాణి వాకథాన్‘ నిర్వహించనున్నట్లు ఆకాశవాణి విజయవాడ కార్యక్రమాల విభాగం అధిపతి జి. దివ్య తెలిపారు.వాకథాన్ జూన్ 5వ తేదీ ఉదయం 6.30 గంటలకు ఆకాశవాణి కార్యాలయ ప్రాంగణం నుంచి ప్రారంభమై డి-అడ్రస్ మాల్ వరకు సాగి, తిరిగి ప్రారంభ స్థానానికి చేరుకుంటుంది.ఆకాశవాణి నినాదమైన ‘బహుజన హితాయ, బహుజన సుఖాయ‘ స్ఫూర్తితో, భారతీయ సంస్క ృతి పరిరక్షణలో ఆకాశవాణి సాగించిన అద్భుతమైన 90 ఏళ్ల ప్రస్థానాన్ని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆమె తెలిపారు. ఈ వాకథాన్లో ఆకాశవాణి, దూరదర్శన్ సిబ్బంది, నగర ప్రముఖులు, రేడియో రంగానికి చెందిన ప్రముఖులు, శ్రోతలు తదితరులు పాల్గొననున్నారు. మొత్తం సుమారు 250 మంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కానున్నారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు, ప్రజా ప్రసార రంగంలో ఆకాశవాణి సాధించిన చారిత్రాత్మక 90 ఏళ్ల సేవలను గుర్తు చేసే ఉద్దేశంతో ఈ వాకథాన్ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా నగర ప్రజలు, శ్రోతలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆకాశవాణి వాకథాన్ను విజయవంతం చేయాలని జి. దివ్య కోరారు.

## దివ్యాంగురాలకి వీల్ చైర్ అందజేసిన వేమారెడ్డి



**తాడేపల్లి, జూన్ 3, మనం న్యూస్ :** మంగళగిరి మండలం వడ్లపూడి గ్రామానికి చెందిన షేక్ జమీరా అనేదివ్యాంగురాలు పుట్టుకతోనే పోలియో వ్యాధితో బాధపడుచున్నది. ఆవిడకి మంగళగిరి వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ దొంతి రెడ్డి వేమారెడ్డి మరియు దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు పులిపాటి దుర్గా రెడ్డి చేతుల మీదుగా వీల్ చైర్ ను తాడేపల్లి లోని బైపాస్ రోడ్ లో గల వేమారెడ్డి ఆఫీస్ వద్ద అందజేసినారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు బొక్క అగస్టీన్, వడ్లపూడి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గుర్రం భరత్, మండల కార్యదర్శి ఎస్ కే బాజీ, షేక్ హసీనా వైఎస్ఆర్ టి యు సి గ్రామ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు .

## ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన సెంటర్ ఎమ్మెల్యే బోండా

**16వ డివిజన్లో 16 కె 77 కె బస్ సర్వీస్ ప్రారంభం**




**విజయవాడ, జూన్ 3 (మనం న్యూస్)ః** ప్రజల చిరకాల కోరిక మేరకు సెంట్రల్ నియోజకవర్గం 1వ డివిజన్లో 16కే, 77కే నూతన బస్సు సర్వీసులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. ఐఆర్ఆర్-2 ఫ్లైఓవర్ సమీపంలోని బస్టాప్ వద్ద బస్సులకు జెండా ఊపి సర్వీసులను ప్రారంభించారు. రాజీవ్నగర్, కండ్రిక, క్రీస్తురాజుపురం, కాళేశ్వరరావు మార్కెట్, రామవరప్పాడు, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతాలకు ప్రయాణించే ప్రజలకు ఈ బస్సు సర్వీసులు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేసి సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు.ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్లో వచ్చిన వినతులను అధికారుల సమక్షంలో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పర్యటనల ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు.షిరిడి సాయినగర్, ప్రశాంత్ కాలనీ, ఎస్ఎల్వీ అపార్ట్మెంట్స్ ప్రాంతాల్లో నివసిస్తున్న వేలాది మందికి అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. దేవీనగర్ ట్రెండ్సెట్ ప్రాంతం నుంచి నేరుగా రహదారి నిర్మాణం చేపట్టి రాకపోకలను సులభతరం చేశామన్నారు. స్ట్రీట్లైట్లు, డ్రైనేజీ పనులు, తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు వివరించారు.ఇటీవల స్థానికులతో నిర్వహించిన సమావేశంలో బస్సు సౌకర్యం, స్ట్రీట్లైట్లు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుపై వచ్చిన విజ్ఞప్తులను వెంటనే అమలు చేశామని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇదే బాధ్యతతో పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టి.పి. రంగబాబు, టి. అమ్మాజీ, లక్ష్మీనారాయణ, ఎస్ఎల్వీ-2 సాయి, జె. సత్యనారాయణ, బి. రామ్ప్రసాద్, గొంది వెంకటేశ్వరరావు, కొలన శ్రీనివాసరావు, ఉన్నం వెంకటేశ్వరరావు, మారం రెడ్డి సుబ్బారావు, కొమ్మినేని సురేష్, నాని, పరుచూరి భార్గవ్, దివ్య, సత్య పాల్గొన్నారు

## తెలంగాణ ప్రజలు మళ్లీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ను కోరుకుంటున్నారు

**అక్కల రామమోహన్ రావు**

**ఇబ్రహీంపట్నం, జూన్ 03, (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగమని, దేశంలోని ఏ పౌరుడైనా భారతదేశంలో ఎక్కడైనా తిరిగే, ఎన్నికల్లో పోటీ చేసే హక్కు కలిగి ఉంటారని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామమోహన్ రావు (గాంధీ) పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు. తెలంగాణలో కొందరు నిరుద్యోగ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను ఖండించిన ఆయన, దేశంలోని ఇతర రాష్ట్రాల ప్రజలు తెలంగాణలో పోటీ చేయడాన్ని వ్యతిరేకించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల జాతీయ నాయకులు దేశవ్యాప్తంగా రాజకీయాలు చేయవచ్చని, అయితే తెలుగు జాతికి చెందిన నాయకులు మాత్రం పోటీ చేయకూడదనడం ఏ విధమైన న్యాయమని ప్రశ్నించారు. దేశం 1990 దశకంలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు దేశాన్ని గట్టెక్కించారని గుర్తు చేశారు. ఆయన మరణానంతరం కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరును ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదని వ్యాఖ్యానించారు. జనసేన



పార్టీ అధ్యక్షుడు మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎప్పటి నుంచో జాతీయ భావజాలంతో ముందుకు సాగుతున్న నాయకుడని, 'భారత్ మాతకు జై' అనే నినాదంతో దేశాభివద్ధినే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. జనసేన పార్టీ జాతీయ భావాలు కలిగిన రాజకీయ పార్టీగా ప్రజల్లో ఆదరణ పొందుతోందని, పవన్ కళ్యాణ్ వంటి నిజాయితీ గల నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో జనసేన పార్టీ జాతీయ పార్టీగా ఎదుగుతుందని అక్కల రామమోహన్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు.

## గాలివాన బాధితులకు అండగా గద్దె క్రాంతి



**విజయవాడ తూర్పు జూన్ 3:** ఇటీవల కురిసిన వర్షాలు, ఈదురుగాలుల కారణంగా ఇళ్లు దెబ్బతిన్న కుటుంబాలకు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సూచనల మేరకు గద్దె క్రాంతి కుమార్ ఆర్థిక సహాయం అందించారు. 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్లోని రాయపాటి సత్తియ్య వీధి ఎదురుగా ఉన్న కాలువ కట్ట పక్కన భారీ మర్రిచెట్టు కూలిపోవడంతో నాలుగు ఇళ్లకు నష్టం వాటిల్లింది. ఘటనపై సమాచారం అందుకున్న ఎమ్మెల్యే గద్దె రామమోహన్ బుధవారం ఉదయం బాధిత ప్రాంతాన్ని పరిశీలించి కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని ఆదేశించారు. దీంతో గద్దె క్రాంతి కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాలుగు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే కూలిపోయిన చెట్టును తొలగించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన ఏర్పాట్లు చేయించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం తరపున కూడా బాధితులకు తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగంశెట్టి రమేష్, గాదిరెడ్డి అమ్ములు, వంశీ, కెల్లా రమేష్, సత్యనారాయణ, కె.శేషుబాబు, సుబ్రహ్మణ్యం, నరసింహా, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి రెండేళ్లు పాలన ప్రజలకు వెన్నుపోటే



**విజయవాడ పశ్చిమ జూన్ 3 ( మనం న్యూస్)ః**ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ నాయకుడు వెలంపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. బుధవారం బ్రాహ్మణవీధిలోని పార్టీ కార్యాలయంలో 'చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు' నిరసన కార్యక్రమ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలు, ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు ప్రయాణం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల వంటి ప్రధాన హామీలు అమలు కాకపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారని అన్నారు. ఐదు లక్షల పెన్షన్లను అన్యాయంగా తొలగించి, రెండేళ్లలో ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయలేదని ఆరోపించారు.మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారని, అర్హులకు ఉద్యోగాలు దక్కకుండా పార్టీ కార్యకర్తలకు ప్రయోజనం చేకూర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. జూన్ 4 నుంచి 12 వరకు 'చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు' పేరుతో క్లస్టర్ల వారీగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి



**జగ్గయ్యపేట జూన్ 3 మనం న్యూస్ :** వంట ఏజెన్సీల నిర్వాహకులు నిర్ణయించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఎంఈఓ ఎల్ చిట్టిబాబు వంట ఏజెన్సీలకు సూచించారు. జగ్గయ్యపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో వంట ఏజెన్సీ వారికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ (టాటా ట్రస్ట్) వారి సౌజన్యంతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ ఎల్ చిట్టిబాబు పాల్గొని ఈ విద్యా సంవత్సరం నుండి ప్రతిరోజు కూడా ప్రభుత్వం ఇ చ్చేటటువంటి మెనూ ప్రకారంగా మధ్యాహ్న భోజన పథకమును అమలు చేయాలని ఈ నెల 12వ తారీకు నుండి పాఠశాలలు పున ప్రారంభం అవుతున్నాయి కాబట్టి ముందుగానే వంట పాత్రలో శుభ్రంగా చేసుకోవాలని, గదులు శుభ్రపరచుకోవాలని ,వంట చేసేటప్పుడు సూచి శుభ్రత పాటించాలని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వడ్డించాలని తెలియ చేశారు .ఈ కార్యక్రమంలో విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ శిరీష పాల్గొని తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. తదనంతరం వివిధ పాఠశాలల ఏజెన్సీ వారు శాంపిల్ గా వంట చేసుకుని వచ్చారు వాటిని లో మొదటి నుండి ఐదు బహుమతులను ఇవ్వటమైనది. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట బాలుర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు సిఆర్పిలు మరియు వంట ఏజెన్సీ వాళ్ళు పాల్గొన్నారు.

# ఐదుగురికి రూ.18.57 లక్షల ఎల్‌ఓసీలు అందజేత ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు



**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో పంపిణీ**

**విజయవాడ పశ్చిమ, జూన్ 3 ( మనం న్యూస్):** మెరుగైన వైద్యం కోసం ఐదుగురు బాధితులకు మొత్తం రూ.18 లక్షల 57 వేల విలువైన ఎల్‌ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను బుధవారం ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఈ ఎల్‌ఓసీలను కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బుల్లా విజయ్కుమార్, అత్తలూరి ఆదిలక్ష్మి పెదబాబు, దుర్గమ్మగుడి ట్రస్ట్ బోర్డు సభ్యుడు అవ్వారు బుల్లబ్బాయి, కూటమి నేతలు పాల్గొన్నారు.48వ డివిజన్ వాగు సెంటర్కు చెందిన ఈ. సింహాచలం (70) గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించడంతో దరఖాస్తు చేసుకున్నారు. ఆమెకు మంజూరైన రూ.5 లక్షల ఎల్‌ఓసీని కుటుంబ సభ్యులకు అందజేశారు.అదే డివిజన్ చిట్టినగర్కు చెందిన బెవర అప్పలనరసమ్మ (66) గర్భాశయ సమస్యతో బాధపడుతుండగా మెరుగైన చికిత్స కోసం మంజూరైన రూ.4 లక్షల ఎల్‌ఓసీని అందించారు. చిట్టినగర్కు చెందిన ఆనంద్ (38) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండగా ఆయనకు కూడా ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేశారు.46వ డివిజన్ సిండికేట్ బ్యాంక్ కాలనీకి చెందిన కొమ్మోజు వరలక్ష్మి (44) గర్భాశయ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా ఆమెకు రూ.3.98 లక్షల ఎల్‌ఓసీ మంజూరైంది. 38వ డివిజన్ కుమ్మరిపాలెం సెంటర్కు చెందిన పి. జరీనా (22) మూత్రపిండాల సమస్యతో బాధపడుతుండగా ఆమెకు రూ.3.07 లక్షల ఎల్‌ఓసీ అందజేశారు. త్వరితగతిన ఎల్‌ఓసీలు మంజూరు చేసి అందజేయడంపై లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు అవసరమైన వైద్య సహాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో వేవిన నాగరాజు, దేవిన హరిప్రసాద్, ఏలూరు సాయి శరత్, దుక్కా దుర్గారావు, జి. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నివారణకు ప్రత్యేక డ్రైవ్



**ఆయిల్ బాల్స్, స్ప్రేయింగ్, ఫాగింగ్**

**విజయవాడ సెంట్రల్, జూన్ 3( మనం న్యూస్):** నగరంలో సీజనల్ వ్యాధుల నివారణకు చేపడుతున్న చర్యల్లో భాగంగా బుధవారం డివిజన్ కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి ఆధ్వర్యంలో ప్రత్యేక మలేరియా నియంత్రణ నిర్వహించారు. డివిజన్ ఇన్చార్జ్ వల్లభనేని సతీష్ సమన్వయంతో మలేరియా ఇన్స్పెక్టర్ రామ్మోహన్రావు నేతృత్వంలో డివిజన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా దోమల వ్యాప్తిని అరికట్టేందుకు కాలువలు, నిల్వ నీటి ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేశారు. అలాగే దోమల నిర్మూలన కోసం స్ప్రేయింగ్, ఫాగింగ్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల వద్ద నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తోట పాండు, మలేరియా శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను నివారించేందుకు ప్రజల సహకారం అవసరమని వారు పేర్కొన్నారు.

# అర్హులకు పెన్షన్లు అందజేసిన బొండా సిద్ధార్థ

**నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా**

**సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని హామీ**

**విజయవాడ, సెంట్రల్ జూన్ 3 (మనం న్యూస్):** సెంట్రల్ నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బొండా సిద్ధార్థ బుధవారం పెన్షన్లు అందజేశారు. సింగ్నగర్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వితంతు, వృద్ధాప్య పెన్షన్లను పంపిణీ చేసి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించారు. ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సూచనల మేరకు పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పి-4 పథకం ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే అనేక నిరుపేద కుటుంబాలకు తోపుడు బండ్లు, ఇస్త్రీ బండ్లు, టిఫిన్ బండ్లు అందించి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ఆర్థిక ఇబ్బందులతో ఉన్న విద్యార్థుల విద్యా ఖర్చులను భరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా



61వ డివిజన్కు చెందిన సంది పాముల రమాదేవి, 24వ డివిజన్కు చెందిన కంభంపాటి సావిత్రికి వితంతు పెన్షన్లు, 61వ డివిజన్కు చెందిన ఎస్.డి. బషీరునిసాకు వృద్ధాప్య పెన్షన్ అందజేశారు. అలాగే 60వ డివిజన్ వాంబే కాలనీకి చెందిన ఎస్.కె. బషీర్కు రూ.4 వేల ఆర్థిక సాయం అందించారు.అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెలా తమ సొంత నిధులతో పెన్షన్లు అందజేస్తామని బొండా సిద్ధార్థ హామీ ఇచ్చారు. పెన్షన్లు అందుకున్న లబ్ధిదారులు బొండా కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని నాయకులు పేర్కొన్నారు.

# నరసింహ స్వామిసేవలో న్యాయమూర్తి విజయలక్ష్మి




**జగ్గయ్యపేట జూన్ 3 మనం న్యూస్ :** మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఫోక్సో చట్టం జిల్లా ఎడిషనల్ న్యాయమూర్తి (విజయవాడ) కె విజయలక్ష్మి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించు కొన్నారు. గురువారం న్యాయమూర్తి విజయలక్ష్మి కుటుంబ సమేతంగా స్వామివారి ఆలయానికి విచ్చేయగా ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికి స్వామివారి దర్శన ఏర్పాట్లను చేశారు.అనంతరం వేద పండితులచే వేదఆశీర్వచనం ,తీర్థప్రసాదాల ను అందించారు.

# 6న ఉయ్యూరులోని సిద్ధార్థ కళాశాల నందు జాబ్ మేళా



**-నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ**

**మచిలీపట్నం, జూన్,03,(మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.06.06.2026 శనివారం నాడు ఉదయం 09:00 గంటలకుఉయ్యూరు లోని అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య సుగర్కేన్ గ్రోవర్స్(అఎ ఖిఎ) సిద్ధార్థ డిగ్రీ కళాశాల నందు 'జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ,ఐఎఎస్ తెలియజేశారు.ఈ జాబ్ మేళాలో ప్రిన్స్టన్ ఐటి సర్వీసెస్, బంధన్ బ్యాంక్, బజాజ్ ఫిన్సర్వ్, జోయాలుక్కాస్, ముత్తూట్ ఫైనాన్స్, కురాకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఇన్నోవ్సోర్స్, సంతోష్ ఆటోమోటార్స్, ముక్కు ఫైనాన్సియల్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, అడెక్కో వంటి 10కు పైగా ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ృట. పి.నరేష్ కుమార్ తెలిపారు.ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనము మరియు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, జూన్ 6న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా జ్టిఇటు//ృజీఇఱడ్డఱు.ృఇఃజౌరి.జీ వెబ్సైట్ నందు తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫారంలతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, ౖఅౠ మరియు సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 79813 68429, 96187 13243 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# అమ్మవారిని దర్శించుకున్న రఘురామకృష్ణరాజు



**విజయవాడ ఇంద్రకీలాద్రి జూన్ 3 (మనం న్యూస్):** ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి దేవస్థానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ శ్రీ రాధాకృష్ణ (గాంధీ), ఈవో వి.కె. శీనా నాయక్ ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, అధికారులు అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్‌కు సహకరించండి




- రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- ఆరోగ్యకర ఓటర్ల జాబితా రూపకల్పన ప్రతిఒక్కరి బాధ్యత
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,జూన్,03,(మనం ప్రతినిధి): భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)కు పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తున్నామని.. ఈ ప్రక్రియ విజయవంతానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు. బుధవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన స్ప గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఓటర్ల జాబితా సమగ్ర సవరణకు సంబంధించి జిల్లాస్థాయిలో కార్యాచరణను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్వోలు, బీఎల్వో సూపర్వైజర్లకు శిక్షణతో పాటు సన్నద్ధత కార్యకలాపాలు ఈ నెల 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలను పోలింగ్ బూత్ స్థాయి బీఎల్వోలకు అందజేసి ఈ నెల 15వ తేదీ నుంచి జులై 14వ తేదీ వరకు సమాచారాన్ని సేకరించనున్నట్లు తెలిపారు. జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం జులై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్లు, అబ్జెక్షన్ల స్వీకరణ ఉంటుందని.. ఆ తర్వాత వీటిని పరిష్కరించి ఈ ఏడాది సెప్టెంబర్ 22న తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందని వివరించారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎల్ఏ)ను నియమించుకోవాల్సిందిగా కోరారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు ఆరోగ్యకర ఓటర్ల జాబితా కీలకమని, దోష రహిత ఓటర్ల జాబితా లక్ష్యంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు జరుగుతున్న కృషికి రాజకీయ పక్షాలు సహకరించాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 1,792 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. కొత్తగా 129 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలను పంపడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, సీహెచ్ చిట్టిబాబు (తెదేపా), తరుణ్ కాకాని (భాజపా), జె.శ్రీనివాస్ (జనసేన), యార్లడ్ల ఆంజనేయ రెడ్డి (వైఎస్ఆర్సీపీ), కె.పరమేశ్వరరావు (ఏఏపీ), రాంమోహన్రావు, టి.వెంకటేశ్వరరావు (బీఎస్పీ), డీవీ కృష్ణ (సీపీఐ-ఎం), కలెక్టరేట్ సమన్వయం విభాగం అధికారి అనుష్ కుమార్, ఎన్నికల డీటీ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రాపురం ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం



- ఎన్హెచ్-30 విస్తరణకు ఆమోదం..
- రూ.24 కోట్లతో నాలుగు లైన్ల రహదారి, సర్వీస్ రోడ్ల నిర్మాణం ఎంపీ కేశనేని చిన్ని

విజయవాడ, తూర్పు జూన్ 3 ( మనం న్యూస్): తిరువూరు-ఇబ్రహీంపట్నం ప్రధాన రహదారిలోని రామచంద్రాపురం వద్ద దశాబ్దాలుగా కొనసాగుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. జాతీయ రహదారి-30 విస్తరణకు భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్హెచ్ఏఐ) ఆమోదం తెలిపినట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు.సుమారు రూ.24 కోట్ల వ్యయంతో నాలుగు లైన్ల రహదారిని అభివృద్ధి చేయడంతో పాటు ఇరువైపులా సర్వీస్ రోడ్లు నిర్మించనున్నారు. దీంతో రామచంద్రాపురం వద్ద నెలకొన్న ట్రాఫిక్ రద్దీ సమస్యకు చెక్ పడటంతో పాటు ప్రయాణికులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు, వ్యాపారులకు ఊరట లభించనుంది.రహదారి వెడల్పు తక్కువగా ఉండటం, వాహనాల రాకపోకలు పెరగడంతో రామచంద్రాపురం వద్ద తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను ఎంపీ చిన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై ఎన్హెచ్ఏఐ అధికారులతో పలుమార్లు సమావేశమై రహదారి విస్తరణ అవసరాన్ని వివరించడంతో పాటు ప్రతిపాదనకు ఆమోదం లభించేలా నిరంతరం అనుసరణ చేసినట్లు తెలిపారు. రోడ్డు విస్తరణ పూర్తయిన అనంతరం ఎన్హెచ్-30పై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గి ప్రయాణ సమయం గణనీయంగా ఆదా కానుందని అధికారులు భావిస్తున్నారు. తిరువూరు, మైలవరం నియోజకవర్గాల ప్రజలు విద్య, వైద్యం, ఉపాధి, వ్యాపార అవసరాల కోసం విజయవాడకు ఈ రహదారిపైనే రాకపోకలు సాగిస్తుండటంతో ప్రాజెక్టు ప్రాంత అభివృద్ధికి దోహదపడనుంది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యత అని, రామచంద్రాపురం ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చేపట్టిన ప్రయత్నాలు ఫలించడం సంతోషంగా ఉందన్నారు. పనులు త్వరితగతిన పూర్తయ్యేలా పర్యవేక్షిస్తామని, ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించేందుకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. రహదారి విస్తరణకు ఆమోదం లభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నీటి సరఫరాపై వైసీపీ నాయకులు అవగాహన పెంచుకోవాలి

- కౌన్సిల్లో ఆమోదించి ఇప్పుడు అడ్డుకోవడం తగదు
- ఎమ్మెల్యే గద్దె రామమోహన్



విజయవాడ, తూర్పు జూన్ 3 ( మనం న్యూస్): నగరంలో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుంటే వైసీపీ నాయకులు అవగాహన లేకుండా విమర్శలు చేస్తున్నారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. నీటి సరఫరా అంశంపై రాజకీయాలు చేయకుండా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు.తూర్పు నియోజకవర్గంలోని గణేష్నగర్లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. కొండ ప్రాంతాల్లో కొత్త వాటర్ ట్యాంకులు నిర్మించి అక్కడి ప్రజలకు కూడా తాగునీరు అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు .మధురానగర్లో నిర్మిస్తున్న వాటర్ ట్యాంకుకు గంగిరెద్దుల దిబ్బ సమీపంలోని ప్రధాన పైప్లైన్ నుంచి నీటిని సరఫరా చేయాలని గతంలోనే కౌన్సిల్లో నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. అప్పట్లో ఆమోదం తెలిపిన వైసీపీ నాయకులు, కార్పొరేటర్లు ఇప్పుడు అదే పనులను అడ్డుకోవడం ఆశ్చర్యకరమన్నారు. భవానీపురంలోని హెడ్ వాటర్ వర్క్స్ నుంచి నగరంలోని అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతోందని, ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నీటిని అందించడం సహజ ప్రక్రియేనని వివరించారు. నగర ప్రజలకు నిరంతరాయం గా నీరు అందించేందుకు కొత్త ట్యాంకుల నిర్మాణం, పైప్లైన్ వ్యవస్థ బలోపేతం పనులు చేపడుతున్నామని చెప్పారు.ప్రధాన పైప్లైన్లు, కొండ ప్రాంతాలకు నీరు అందించే ప్రత్యేక పైప్లైన్లు వేర్వేరుగా ఉంటాయని, ఈ అంశంపై కనీస అవగాహన లేకుండా వైసీపీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. నగరంలోని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ను ఆధునికీకరించేందుకు కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. జనసేన నాయకుడు కృష్ణమోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై కావాలనే వైసీపీ నాయకులు అవాస్తవ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కొండ ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే గద్దె రామమోహన్పై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో తాడి బాబూరావు, దాసరి గాబ్రియేల్, పడాల గంగాధర్, గద్దె రమేష్, పేరేపి ఈశ్వర్, సుగసాని రత్నశ్రీ, గుత్తికొండ కృష్ణమోహన్, యలమంచిలి పండు, ముత్యాల కృష్ణ, బండి సాయి కోమలి తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు రెండేళ్ల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు




నందిగామ, జూన్3,(మనం న్యూస్): నందిగామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, నందిగామ నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా చేపట్టనున్న ‘వెన్నుపోటుకు రెండేళ్లు‘ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, టీడీపీ మేనిఫెస్టో, సూపర్ సిక్స్ హామీల అమలుపై ప్రజలకు వాస్తవాలు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అనంతరం ‘వెన్నుపోటుకు రెండేళ్లు‘ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను డాక్టర్ జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.జూన్ 4న మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు, జూన్ 8 లేదా 9న ఇండోర్ సమావేశాలు, జూన్ 12న భారీ ర్యాలీలను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమాల ద్వారా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా సమస్యలపై పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, పార్టీ వివిధ అనుబంధం విభాగల నాయకులు పాల్గొన్నారు.

# రామ్ చరణ్ పెద్ది సినిమా భారీ విజయాన్ని సాధించి ప్రేక్షకాదరణ పొందుతుంది



- విజయవాడలో పెద్ది భారీ స్క్రీన్ షో కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట జూన్ 3 మనం న్యూస్ : మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన పెద్ది సినిమా భారీ విజయాన్ని సాధించి ప్రేక్షక దరణ పొందాలని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆకాంక్షించారు. విజయవాడ, గాంధీనగర్లోని రాజ్ యువరాజ్ థియేటర్ వద్ద పెద్ది సినిమా విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్ షో కార్యక్రమంలోసెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బోండా ఉమా మహేశ్వరరావు(ఉమా) తో కలిసి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన పెద్ది చిత్రం భారీ విజయాన్ని సాధించి ప్రేక్షకుల ఆదరణ పొందాలని సామినేని ఉదయభాను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొన్న మెగా అభిమానులు సందడి చేశారు.

# చిన్నారుల సమగ్ర వికాసానికి నవ చేతన



- 0-6 ఏళ్ల చిన్నారులకు ప్రత్యేక స్క్రీనింగ్
- ఎదుగుదల ఆలస్యాలను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు చర్యలు
- ఏఐ ఆధారిత స్క్రీనింగ్తో కార్యకలాపాలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

(విజయవాడ,మనం బ్యూరో): చిన్నారులకు ఆరోగ్యకరమైన మంచి భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో వారి సమగ్ర వికాసానికి నవ చేతన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని.. ఈ కార్యక్రమం విజయవంతానికి సమన్వయ శాఖల అధికారులు సమష్టిగా కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నవచేతన కార్యక్రమంపై మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ చిన్నారుల్లో ఎదుగుదల ఆలస్యాలు, వైకల్యతను ప్రారంభ దశలోనే గుర్తించి వారికి తక్షణ సహాయక సేవలు అందించేందుకు ప్రభుత్వం నవచేతన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని.. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత మొబైల్, డిజిటల్ టూల్స్ ద్వారా పిల్లల ఎదుగుదల స్థాయిని అంచనా వేయొచ్చన్నారు. చిన్నారుల శారీరక, మానసిక, భాషా, సామాజిక, స్వయం సహాయక నైపుణ్యాలను పరిశీలించి సమస్యలను ముందుగానే గుర్తించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. పిల్లల ప్రవర్తన, మాట, కదలికలు, సామాజిక నైపుణ్యాలను పరిశీలించి స్క్రీనింగ్ డేటాను యాప్లో నమోదు చేస్తారన్నారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ అవసరమైన పిల్లలను వైద్య, ఇతర నిపుణుల వద్దకు రిఫర్ చేసి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పిల్లల జీవితంలో మొదటి వెయ్యి రోజులు అత్యంత కీలకమని.. మెదడు అభివృద్ధిలో సుమారు 80 శాతం మూడేళ్లలోపు పూర్తవుతుందని వివరించారు. ఈ దశలో ప్రత్యేక దృష్టిసారించడం ద్వారా చిన్నారులకు భద్రమైన జీవితాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. ఎదుగుదల సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా సరైన చికిత్స, థెరపీ, ప్రత్యేక శిక్షణ అందించవచ్చని.. ఈ కార్యక్రమం విజయవంతానికి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్య శాఖ తదితరాలు పరస్పర సహకారంతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ అధికారి రుక్సానా సుల్తానా బేగం, డీఎంహెచ్వో డా. జె.ఇందుమతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. శరత్, ఆర్బీఎస్కే పీవో డా. జి.మాధవి నాయుడు, సీడీపీవోలు భానుమతి, జ్యోత్స్న, లక్ష్మీ భార్గవి, సత్యవతి, పుష్పలత, కృష్ణ కుమారి, సూపర్వైజర్లు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సరైన సన్నద్ధతతో సర్‌కు సిద్ధం!



- ఈ నెల 5 నుంచి ఓటర్ల జాబితా సమగ్ర సవరణకు సన్నద్ధత కార్యకలాపాలు
- అధికారులు, సిబ్బంది శిక్షణపై ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, జూన్,03,(మనం న్యూస్): ప్రజాస్వామ్య వ్యవస్థ పరిఢవిల్లేందుకు దోష రహిత ఓటర్ల జాబితా కీలకమని.. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఈ నెల 5 నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)కు సన్నద్ధత కార్యకలాపాలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.బుధవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026పై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఏపీ సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను, ఎన్నికల విభాగం అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా జరగాల్సిన సర్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ జిల్లా అధికారులతో మాట్లాడుతూ జూన్ 15 నుంచి జులై 14 వరకు బీఎల్వోల ద్వారా ఇంటింటి సర్వే జరుగుతుందని. జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం జులై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్లు, అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని.. ఆ తర్వాత వీటిని పరిష్కరించి ఈ ఏడాది సెప్టెంబర్ 22న తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందని వివరించారు. ఈ నేపథ్యంలో అధికారులు ఈసీఐ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటిస్తూ ప్రతి దశలోనూ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బందికి శిక్షణ, రాజకీయ పార్టీలతో సమావేశాలు, ఎన్యూమరేషన్ ఫారాల (ఈఎఫ్) జనరేషన్, ప్రింటింగ్, ఈఎఫ్ల అందజేత, స్వీకరణ ఇలా ప్రతి అంశంపైనా స్పష్టతతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో కలెక్టరేట్ సమన్వయ విభాగం అధికారి అనుష్ కుమార్, ఎలక్షన్ డీటీ గోపాలరెడ్డి పాల్గొన్నారు.

# అమరావతిపై జగన్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారు




- ల్యాండ్ పూలింగ్లో భూములు ఇచ్చిన దాదాపు ప్రతి రైతుకు ప్లాట్లు కేటాయించాం
- అమరావతి అభివృద్ధిని చూసే ధైర్యం జగన్కు లేదు
- వర్షాకాలానికి ముందే కొండవీటి వాగు, పాలవాగు వద్ద ప్రత్యేక చర్యలు
- మంత్రి నారాయణ

అమరావతి, జూన్ 03,(మనం ప్రతినిధి): అమరావతి రాజధాని నిర్మాణంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవని, వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని పురపాలక శాఖ మంత్రి నారాయణ తీవ్రస్థాయిలో విమర్శించారు. అమరావతి రాజధాని ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించకుండా, ఏసీ గదుల్లో కూర్చొని విమర్శలు చేయడం బాధ్యతారాహిత్యమని ఆయన పేర్కొన్నారు.అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు, వెస్ట్ బైపాస్ బైపాస్ ప్రాంతాల్లో జరుగుతున్న పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి నారాయణ, రాజధాని అభివృద్ధి, రైతులకు ప్లాట్ల కేటాయింపు, వర్షాకాల సన్నాహక చర్యలు, భూసేకరణ తదితర అంశాలపై సమగ్ర వివరణ ఇచ్చారు.

## అమరావతి అభివృద్ధిపై అసత్య ప్రచారం చేస్తున్న వైసీపీ

అమరావతిలో భూములు ఇచ్చిన రైతులకు ప్లాట్లు ఇవ్వలేదని వైసీపీ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా మొత్తం 35,057 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించగా, 34,563 మంది రైతులకు ఇప్పటికే ప్లాట్లు కేటాయించినట్లు వెల్లడించారు.ఇంకా ప్లాట్లు కేటాయించాల్సిన భూమి కేవలం 494 ఎకరాలు మాత్రమే ఉందని, అవి కూడా కోర్టు వివాదాలు, వారసత్వ సమస్యలు, కుటుంబ వివాదాలు, సంబంధించిన సమస్యలు వల్ల మాత్రమే పెండింగ్లో ఉన్నాయని తెలిపారు.రైతులకు ప్లాట్లు ఇవ్వలేదని చెప్పడం పూర్తిగా అబద్ధం.దాదాపు ప్రతి రైతుకు ప్లాట్లు కేటాయించాం. మిగిలిన కొద్దిమంది రైతుల సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరిస్తున్నాం' అని ఆయన స్పష్టం చేశారు.

## ప్లాట్ల రిజిస్ట్రేషన్లు వేగంగా కొనసాగుతున్నాయి

ల్యాండ్ పూలింగ్ కింద కేటాయించిన 70,876 ప్లాట్లలో 63,347 ప్లాట్ల రిజిస్ట్రేషన్లు ఇప్పటికే పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. మిగిలిన 7,529 ప్లాట్ల రిజిస్ట్రేషన్లు వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్నాయని వివరించారు.వాటిలో కోర్టు కేసులు, కుటుంబ వివాదాలు, విదేశాల్లో లేదా ఇతర రాష్ట్రాల్లో ఉన్న రైతులు, ఇనాం మరియు దేవాదాయ భూములకు సంబంధించిన అంశాలు ప్రధాన కారణాలుగా ఉన్నాయని చెప్పారు.ప్రభుత్వం వల్ల ఒక్క రిజిస్ట్రేషన్ కూడా ఆగిపోలేదు. రైతుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అని మంత్రి పేర్కొన్నారు.

# 23వ రోజు మజ్జిగ పంపిణీ

- స్థానికులకు వేసవి ఉపశమనం

విజయవాడ, సెంట్రల్ జూన్ 3 (మనం న్యూస్): వేసవి తీవ్రత దృష్ట్యా 64వ డివిజన్లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. బుధవారం 23వ రోజు నిర్వహించిన కార్యక్రమంలో స్థానికులకు మజ్జిగ పంపిణీ చేశారు.ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు 64వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాకొల్లు రవికుమార్ ఆధ్వర్యంలో డివిజన్ పార్టీ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో స్థానికులు మజ్జిగను స్వీకరించారు. కార్యక్రమంలో యువనాయకుడు కాకొల్లు హర్షసాయి, యూనిట్ ఇన్చార్జి కాకొల్లు వరలక్ష్మి, బెవర నారాయణ, ప్రధాన కార్యదర్శి ఎస్కే బాబు, యూనిట్ ఇన్చార్జి కోమరి రాజేష్, పొట్నూరి వంశీ, సీనియర్ నాయకులు కంకణాల బాబు, వెంకటేశ్వరరావు, అజయ్, అడప సాయి, కుప్పిలి రమణ, భోగి రవికుమార్, లంకె నాగేశ్వరి, మహాలక్ష్మి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

